క్లుప్తంగా

రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలి : ఎంపీ

మిడ్జిల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మున్ననూర్, వెలుగోమ్ముల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలని అన్నారు.ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, నాగురావు నామోజీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనువాస్‌రెడ్డి, పాపయ్యగౌడ్, రాజేశ్వర్, లాలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బెంచీలు అందజేత

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి 100డ్యుయెల్ డెస్క్ బెంచీలను సోమవారం అందజేశారు. బెంచీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రిన్సిపాల్ కౌసర్‌జహాన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం 100 బెంచీలను ఇవ్వగా మరో 100 బెంచీలు త్వరలో కళాశాలకు రానున్నాయి.

వృద్ధులకు పింఛన్లు అందజేత



నవాబుపేట: ప్రతినెల తన సొంత ఖర్చుల నుంచి వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందజేస్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి తెలిపారు. సోమవారం ఆయన రెండవ నెల పింఛన్లను అందించారు. ఒక్కొక్కరికి రూ.100 చొప్పున 115 మందికి ఫించన్లు అందించారు. కార్యక్రమంలో సుధాకర్‌చారి, శర్మ, ఆంజనేయులు. చందు, నిరంజన్, శ్రీనివాస్, రఘు ఉన్నారు.

ఎన్యుమరేటర్ల సమస్యలను పరిష్కరించాలి



మిడ్జిల్: గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. సోమవారం మండల ప్రత్యేకాధికారి వెంకటేష, తహసీల్దార్ రాజుకు ఆయూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సర్వేను ఉదయం పూట నిర్వహించాలని, ఒక ఎన్యుమరేటర్‌కు వంద ఇళ్లు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులకు నష్టం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో మండల అధ్యక్షులు వెంకటయ్య, నర్సింహులు, రమేష్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

పత్తి లోడ్ వాహనాల బారులు



అడ్డాకుల: మండల కేంద్రం శివారులోని ఎస్ఎస్‌వీ స్పిన్నింగ్ మిల్లు వద్ద పత్తి లోడ్ వాహనాలు బారులు తీరాయి. శని, ఆదివారాలు సెలవు దినం కావడంతో వాహనదారులు కాటన్‌మిల్లు వద్ద పడిగాపులు కాశారు. సోమవారం ఇక్కడి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను ప్రారంభించారు. కాటన్ మిల్లు నుంచి మొదలైన వాహనాల వరుస జాతీయ రహదారిని తలపించింది.

ఆటో డ్రైవర్ నిజాయితీ



జడ్చర్ల టౌన్: ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను అందించి ఓఆటోడ్రైవర్ నిజాయితీ చాటుకున్నాడు. ఈసంఘటన సోమవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కావేరమ్మపేటకు చెందిన ముస్లిం మహిళ బస్టాండ్‌కు వెళ్లేందుకు ఖాజా అనే ఆటోడ్రైవర్ ఆటో ఎక్కింది. బస్టాండ్ రాగానే బ్యాగ్‌ను వదిలేసి దిగి వెళ్లిపోయింది. అందులో తులం బంగారు నగలు, 5తులాల వెండి బ్రాస్‌లెట్‌తోపాటు కొన్ని దుస్తులు ఉన్నాయి. కొద్దిసేపటికి ఆటోలో బ్యాగ్‌ను డ్రైవర్ గమనించి పోలీస్‌స్టేషన్‌లో అందిచాలని అనుకున్నాడు. ఈమేరకు ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్‌హాజీతో కలిసి బ్యాగ్‌ను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. అప్పటికే బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. ఆమెకు బ్యాగ్‌ను అందజేయడంతో ఆనందం వ్యక్తంచేసింది. ఆటో డ్రైవర్ ఖాజాను సీఐ ఆదిరెడ్డితో పాటు పలువురు అభినందించారు.





జడ్చర్ల మండలం మీనాంబరం ఆలయంలో భజన చేస్తున్న భక్తులు, వెంకటేశ్వరాలయంలో వెలిగించిన దీపాలు



వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులు వెలిగించిన దీపాలు

కార్తీక దీపోత్సవం

- కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు
- కిటకిటలాడిన దేవాలయాలు
- ఘనంగా లక్ష దీపోత్సవం

జడ్చర్ల టౌన్: కార్తీక రెండో సోమవారం రోజున శివాలయాలు శివనామ, ఓంకారంతో మార్మోగగా వైష్ణవాలయాలు గోవిందనామ జపం చేశారు. త్రినేత్రుడికి అభిషేకాలు చేసి దీపాలు వెలిగించేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలివచ్చారు. మండలంలోని మీనాంబరం పరుషవేదీశ్వర ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. వాసవీవనితక్లబ్ ఆధ్వర్యంలో రాత్రి ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. అనంతరం భజనలు, స్వామికి పల్లకిసేవ జరిపించి అన్నదానం చేశారు. సీఐ ఆదిరెడ్డి దంపతులు దీపోత్సవంలో పాల్గొన్నారు. వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలోనూ లక్షదీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, రమాసహిత సత్యనారాయణస్వామి దేవాలయాల్లో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. పాతబజార్ భాగ్యేశ్వరాలయం, గంగాపురం రోడ్డులోని త్రిలింగేశ్వర ఆలయంలో భక్తులు అభిషేకాలు, కార్తీక దీపాలు వెలిగించారు.



మీనాంబరం పరుషవేదీశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఆలయాల సందర్శన

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగులాంబ శక్తిపీఠంతో పాటు పలు ఆలయాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఆసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలరాజు, నాయకులు రాములు, నర్సిములు, వేణు రాజేశ్వరి, ఉమాదేవి, సాయిజ్యోతి, సింధు, కుసుమ, సాయిప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ సన్నిధిలో నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం సభ్యులు

మూడోరోజుకు చేరిన ‘సర్వే’



జిల్లా కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సోమవారం మూడోరోజుకు చేరింది. మొత్తం 49 వార్డులలో 526 మంది ఎన్యుమరేటర్లు, 53 మంది సూపర్‌వైజర్లు తమకు కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లారు. తాజాగా 4,254 మంది కుటుంబ యజమానుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. మొత్తం 78,696 ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 10,314 ఇళ్లను మాత్రమే కవర్ చేయగలిగారు.

అలవాటు పడ్డారు..

నవాబుపేట: మొదట్లో సర్వేలో ప్రజల నుంచి వచ్చే సమాధానాలు రాబట్టేందుకు ఇబ్బందులు పడ్డ అధికారులు తాజాగా వాటికి అలవాటు పడ్డారు. సోమవారం మండలంలో మొత్తం 13815 ఇళ్లకు గాను 2877 ఇళ్లు సర్వే పూర్తిచేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, బద్రునాయక్ తెలిపారు. సర్వేలో 98మంది ఎన్యుమరేటర్లు, 10మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. మండలంలో ఇంకా 10939 ఇళ్లను సర్వే చేయాల్సి ఉంది.

ప్రజావాణికి మూడు దరఖాస్తులు

జడ్చర్ల టౌన్: మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మూడు దరఖాస్తులు అందాయి. పందుల తరలింపుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు తెలుగు సత్తయ్య వినతిపత్రం అందించారు. పోలేపల్లి వద్ద లెదర్‌పార్క్‌ను త్వరగా ప్రారంభించాలని చర్మకారుల సంఘం వినతిపత్రం సమర్పించింది. మూడో వినతిపత్రం పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినదిగా తహసీల్దార్ తెలిపారు.

ఒక్క దరఖాస్తు

నవాబుపేట: ప్రజావాణికి సోమవారం ఒక దరఖాస్తు మాత్రమే వచ్చినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. ఈదరఖాస్తు సైతం రెవెన్యూకు సంబంధించిందని, పరిష్కారం కోసం తహసీల్దార్ చర్యలు చేపట్టారన్నారు. ఇప్పటివరకు వచ్చిన వాటిలో ఏడు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ప్రజావాణికి రెండు..

భూత్పూర్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రహమాన్ తెలిపారు. రెండు దరఖాస్తుల్లో ఒకటి విద్యాశాఖకు కాగా రెండోది రెవెన్యూ శాఖకు సంబంధించినట్లు తహసీల్దార్ చెప్పారు.


రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో జిల్లాకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులతో క్రీడా సంఘం ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: రంగారెడ్డి జిల్లా హస్తినాపురంలో ఈనెల 9, 10 తేదీల్లో ఉషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు మెరుగైన ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఉషూ అసోసియేషన్ మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీల్లో అండర్–14 విభాగం 48 కేజీ కేటగిరిలో సయ్యద్ అఖిల్ బంగారు పతకం, 45 కేజీలో ఎం.శ్రీనాథ్ కాంస్య పతకం, అండర్–12 విభాగం 30 కేజీ కేటగిరిలో సాయి వంశీ కాంస్య పతకం, 33 కేజీలో విశ్వకరణ్ కాంస్య పతకాలు పొందినట్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో క్రీడాకారులను ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌పీ వెంకటేశ్, కురుమూర్తిగౌడ్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉషూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ షకీల్, కార్యదర్శి తాజుద్దీన్, కోశాధికారి ఇలియాజ్ బిన్ సిద్దిఖీ, ఖాజాఖాన్, కోచ్‌లు నవీన్‌కుమార్, సయ్యద్ అశ్వాక్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జడ్చర్ల టౌన్: పెండింగ్ బిల్లులతో పాటు వేతనాలను చెల్లించాలని మధ్యాహ్నభోజన కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో వారు ధర్నా నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు వేతనాలు, బిల్లులు చెల్లించలేదని కార్మికులు ఆందోళన వ్యక్తంచేశారు. పాఠశాలలో గుడ్లు ఇవ్వకుంటే హెడ్మాస్టర్లు ఒత్తిడి చేస్తున్నారని, గుడ్డు ధరను పెంచాలని కోరారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ బ్రహ్మంగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడి సరికాదు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై కొంతమంది దాడి చేయడం సరికాదని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కార్యదర్శి చంద్రనాయక్, అసోసియేట్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్, వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షకార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, కృష్ణకుమార్‌గౌడ్ యూనిట్ అధ్యక్షుడు దేవేందర్ సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో ఖండించారు. కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దోషులు ఎంతటివారైనా చట్టపరిధిలో కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాన్ని నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దాడికి పాల్పడినవారిని శిక్షించాలి..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌గోపాల్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతుల ముసుగులో కొంత మంది అధికారులపై దాడిచేయడం హేయమైనచర్య అని అన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కోటకదిరలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ముదిరాజ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోటకదిర గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికి కులమతాలకు అతీతంగా సముచిత స్థానం, ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, గోవింద యాదవ్, నాయకులు ఎన్‌పీ వెంకటేష్, ముకుంద రమేష్, మాధవరెడ్డి, గోవింద్‌యాదవ్, ఆశన్న, శ్రీనివాస్‌యాదవ్, రామచంద్రయ్య, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ క్రీడలు: పాలమూరు యూనివర్సిటీ(పీయూ)లో ఉర్దూ విభాగం ఏర్పాటుచేయాలని మిల్లిమహజ్ మహబూబ్‌నగర్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పీయూలో ఉర్దూ విభాగం లేకపోవడంతో ఉర్దూ మీడియం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అశోక్‌టాకీస్ చౌరస్తాలో మౌలానా స్మారక స్థూపం ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మిల్లి మహజ్ మహబూబ్‌నగర్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాష, కన్వీనర్ తఖీహుస్సేన్, అబ్దుల్లాసున్నీ, మొయిజ్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

దేవరకద్ర: మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో 3.80లక్షల చేపపిల్లలను వదిలారు. దేవరకద్ర పెద్ద చెరువులో 60వేల చేపపిల్లలను వదిలన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 266 చెరువుల్లో 39లక్షల చేపపిల్లలను వదిలామన్నారు. జిల్లా మత్స్యశాఖ ఏడీ రాధారోహిణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఈఓ సీత్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

- తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను బీసీ డీ నుంచి బీసీ ఏ గ్రూపుకు మార్చాలని, దేవరకద్ర పెద్దచెరువు వద్ద గంగామాత దేవాలయం నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలంటూ ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే మధుసూన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.



కోయిల్‌సాగర్‌లో చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

పాలమూరు అభివృద్ధికి సీఎం కృషి..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలమూరు అభివృద్ధిని ఎవరైనా అడ్డుపడితే సహించేదిలేదన్నారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు



తిర్మలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

రాజాపూర్: రైతుల ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు అని ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో, బాలానగర్ మండల ఉడిత్యాల గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తామన్నారు. కోఆపరేటివ్ మానిటర్ శ్రీధర్‌గౌడ్, బాలానగర్ ఏఓ సుజాత, ఏఈఓ మహేష్, నాయకులు మహిపాల్‌రెడ్డి, యాదయ్య, శంకర్‌నాయక్, జగన్ పటేల్, మల్లేష్, శరణయ్య పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం సేవలు మరవలేనివి

- కలెక్టర్ విజయేందిర



కలెక్టరేట్‌లో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ విజయేందిర అన్నారు. మౌలానా జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా జయంతిని ప్రభుత్వం ప్రతి సంవత్సరం మైనార్టీ సంక్షేమ దినంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యావ్యవస్థ పటిష్టతకు ఆయన ఎంతో కృషిచేశారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఓ నర్సిములు, మైనార్టీ సంక్షేమాధికారి శంకరాచారి, డీపీఓ పార్థసారథి, బీసీ సంక్షేమాధికారి ఇందిర ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలి...

భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాంను ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజు అన్నారు. మౌలానా జయంతి సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోసిన్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, సుధాకర్, సతీష్, అహ్మదోద్దీన్, ఇమ్రాన్, వెంకట్‌రాములు, కిషన్‌పవార్, రమేష్‌నాయక్, హనుమంతునాయక్, అభిషేక్, గాయత్రి, లావణ్య, ఇబ్రహీం, ఖదీర్, జావేద్, నయీమ్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ శాంతీబాయి, పీసీసీ ఉపాధ్యక్షుడు రాంలాల్ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు బుచ్చిబాబు, అనంతయ్యగుప్త, రిటైర్డ్ హెచ్‌ఎం రాములు, గోపాల్, ఆశన్న, రహీం పాల్గొన్నారు.



అడ్డాకులలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అల్‌ఫైజ్ ఆధ్వర్యంలో ..

స్టేషన్ మహబూబ్‌నగర్: అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సోమవారం నేషనల్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మౌలానా అబుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. మౌలానా అబ్దుల్ కలాం నేటితరం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జీఎంఆర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, నాయకులు వినోద్‌కుమార్, ఎన్‌పీ.వెంకటేశ్, చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, ఫయాజ్, గులాం జహీర్, అజ్మత్‌లీ, అవేజ్, ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం అడ్డాకులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీహరి, దశరథరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, సయ్యద్ షఫి, రాములు, శేఖర్‌రెడ్డి, మేఘనాథ్, బంగారయ్య, బాల్‌రాజు, జగదీష్ తదితరులు ఉన్నారు.



మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో అబుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహమ్మదాబాద్‌లో మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు